క్లుప్తంగా

రోడ్లపై ధాన్యం ఆరబోయొద్దు

సిరిసిల్ల: రైతులు వరి పొలాలను కోసి వడ్లను రోడ్లపై ఆరబోయొద్దని సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెల్ముల స్వరూపారెడ్డి కోరారు. సిరిసిల్లలో ఆమె శనివారం విలేకరులతో మాట్లాడారు. సిరిసిల్ల రెండో బైపాస్ రోడ్డు రగుడు నుంచి వెంకటాపూర్ వరకు రోడ్డుపై వడ్లను ఆరబోయడం మూలంగా గతేడాది రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయాయని గుర్తు చేశారు.

పకడ్బందీగా ధాన్యం సేకరణ

ముస్తాబాద్: యాసంగి సాగులో వచ్చిన ధాన్యం సేకరణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేశామని పోతుగల్ ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి అన్నారు. పోతుగల్ ఏఎంసీలో ధాన్యం సేకరణ నిర్వాహకులకు వెయింగ్ మిషన్లు, టార్పాలిన్లు, పాడీక్లీనర్లను శనివారం అందజేశారు. వైస్ చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, కార్యదర్శి హరినాథ్, నర్సింలు, నిషాంత్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌ను కలిసిన నాయకులు

కోనరావుపేట: తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వరలక్ష్మిని మండల నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఏఎంసీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి ప్రభాకర్, నాయకులు రాస రవీందర్‌రెడ్డి, వినయ్‌గౌడ్ తదితరులున్నారు.

ఉచిత పశు వైద్యశిబిరం

తంగళ్లపల్లి: బద్దెనపల్లి గ్రామంలో శనివారం సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ, పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్యశిబిరం నిర్వహించారు. పాడి రైతులకు ఉచితంగా పశువుల మందులు పంపిణీ చేశారు. ఏఎంసీ చైర్‌పర్సన్ వెలుముల స్వరూప–తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ఏఎంసీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, నాయకులు శ్రీకాంత్‌గౌడ్, అభినయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనదారుడిపై ఫిర్యాదు

తంగళ్లపల్లి: నేరెళ్ల గ్రామంలో శనివారం రాత్రి సిద్దిపేట డిపోకు చెందిన ఆర్టీసీ బస్సును వెనక నుంచి ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టాడు. ఆర్టీసీ సిబ్బందితో గొడవకు దిగాడు. ఆర్టీసీ సిబ్బంది బస్సులో ఉన్న ప్రయాణికులతో సహా మండల కేంద్రానికి చేరుకొని ద్విచక్ర వాహనదారుడిపై తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ద్విచక్ర వాహనదారుడి వివరాలు తెలియరాలేదు.

పోస్టులు భర్తీ చేయాలి

సిరిసిల్లకల్చరల్: ఆశ వర్కర్లపై పని భారం పెరుగుతోందని, ఖాళీగా ఉన్న ఆశ వర్కర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని సీఐటీయూ కార్యదర్శి కోడం రమణ డిమాండ్ చేశారు. శనివారం ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. ఇల్లంతకుంట మండలం వెల్జిపూర్‌లో గ్రామంలో ఖాళీగా ఉన్న స్థానంలో రహీంఖాన్‌పేటలో పని చేస్తున్న తార అనే ఆశ వర్కర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారని, లెప్రసీ వర్క్ పూర్తి చేసుకొని ఆటోలో తిరిగి వస్తూ ప్రమాదానికి గురయ్యారన్నారు. ఈ ఘటనలో గాయపడిన ముగ్గురు ఆశ వర్కర్లకు మెరుగైన వైద్య సహాయమందించాలని అన్నారు. అన్నల్‌దాస్ గణేశ్, జిందం కమలాకర్ తదితరులున్నారు.

గుండెపోటుతో రైతు మృతి


శ్రీనివాస్‌రెడ్డి (ఫైల్)

ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్‌కు చెందిన కొండాపురం శ్రీనివాస్‌రెడ్డి(52) అనే రైతు శనివారం గుండెపోటుతో మృతిచెందారు. శ్రీనివాస్‌రెడ్డి గుండెనొప్పితో బాధపడుతుండగా.. కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించేలోపే మరణించాడు. నిత్యం వ్యవసాయ పనులు చేసే శ్రీనివాస్‌రెడ్డి గుండెపోటుకు గురికావడంపై గ్రామ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మృతుడికి భార్య విజయ, ఇద్దరు కూతుళ్లు, కుమారుడున్నారు.

క్రైస్తవులపై దాడులను అరికట్టాలి

వీర్నపల్లి: మండలం కేంద్రంలో మండల పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు జే పాలు ఆధ్వర్యంలో పాస్టర్లు, క్రైస్తవులు, సంఘ కాపరులు, విశ్వాసులు పాస్టర్ ప్రవీణ్ పగడాల అకాల మరణానికి సంతాపం సూచకంగా శనివారం కొవ్వొత్తులతో సమావేశాన్ని నిర్వహించారు. క్రైస్తవులపై దాడులను అరికట్టాలని కోరారు.

బీఆర్ఎస్ అక్రమాలపై విచారణ జరపాలి

సిరిసిల్లటౌన్: బీఆర్ఎస్ హయాంలో మున్సిపల్‌తోపాటు వివిధ ప్రభుత్వపరమైన కాంట్రాక్టు పనుల్లో అక్రమాలపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాశ్ అన్నారు. శనివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కత్తెర దేవదాసు, కమలాకర్ రావు, కల్లూరి చందన, వెల్ముల తిరుపతిరెడ్డి, నేరెళ్ల శ్రీకాంత్, కుడిక్యాల రవికుమార్, కాముని నళినికాంత్ తదితరులు పాల్గొన్నారు.





పండుగ సందడి

ఉగాది పండుగ సంబరాలను ఆదివారం జరుపుకునేందుకు ప్రజలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ పండుగకు అవసరమైన వస్తువులు, సామగ్రి కొనుగోలు చేశారు. మామిడి ఆకులు, కాయలు, వేప పువ్వు, కుండలు, పూలు తదితరాలు మార్కెట్‌లో బేరమాడుతూ కనిపించారు. – సాక్షి ఫొటోగ్రాఫర్, రాజన్న సిరిసిల్ల


కిషన్‌దాస్‌పేటలో ఉగాది వేడుకలు


ఓబులాపూర్ పాఠశాలలో..


ముస్తాబాద్: ఉగాది వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు

ముందస్తు ఉగాది వేడుకలు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో శనివారం ముందస్తు ఉగాది పండుగ వేడుకలను నిర్వహించారు. పాఠశాలల్లో పచ్చడి తయారు చేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు తాగారు. ఎంఈవో కృష్ణహరి, ప్రధానోపాధ్యాయులు హన్మండ్లు, మనోహరచారి, ఎండీ లతీఫ్, రాజిరెడ్డి పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట మేజర్ పంచాయతీ పరిధిలోని కిషన్‌దాస్‌పేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉమాశంకర్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు చేశారు. మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజుయాదవ్, హెచ్‌ఎం సంపత్‌కుమార్, టీచర్లు మిట్టపల్లి ప్రశాంత్‌కుమార్, తుమ్మనపల్లి నరేశ్, పంపరి రజిత, నీలిమ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్‌పర్సన్ మానస, అంగన్‌వాడీ టీచర్లు నల్లనాగుల కవిత, కొత్రి సునీత పాల్గొన్నారు.

సిరిసిల్లటౌన్: సిరిసిల్లలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఉగాది వేడుకలు నిర్వహించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

వేములవాడఅర్బన్: పట్టణంలోని న్యూఅర్బన్ ప్రభుత్వ పాఠశాల, సరస్వతి బ్లాక్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నిర్వహించారు.

తంగళ్లపల్లి: ఓబులాపూర్, నేరెళ్ల ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉగాది పచ్చడి స్వీకరించారు. హెచ్‌ఎంలు బండి ఉపేందర్, దుబ్బాక ప్రభాకర్ పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ఉగాది, రంజాన్ వేడుకలు నిర్వహించారు.

ముస్తాబాద్: గూడెం ప్రాథమిక పాఠశాలలో ఉగాది విశిష్టత, షడ్రుచుల పచ్చడి తయారీ విధానాన్ని విద్యార్థులకు వివరించారు. యూనిమోని ఫైనాన్స్ కంపెనీ సీఎస్ఆర్ ఫండ్ ద్వారా పాఠశాలలో ప్యూరీఫైడ్ నీటినందించే మిషన్‌ను ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు లక్ష్మిపతి, కంపెనీ సీఈవో కృష్ణన్, జోనల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, రీజనల్ మేనేజర్ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: నర్సింగపూర్, సనుగుల ప్రాథమిక పాఠశాలలో పండుగ విశిష్టతను విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు జలందర్‌రెడ్డి, కట్కూరి ముఖేశ్ వివరించారు.

గంభీరావుపేట: దమ్మన్నపేట, గజసింగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు వివరించారు.

వీర్నపల్లి: గర్జనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉగాది సంబరాలను జరుపుకున్నారు. బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్, ఉపాధ్యాయులు కముటం శేఖర్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేట: మోడల్ స్కూల్, కనగర్తి ప్రాథమిక పాఠశాలలో ఉగాది పచ్చడి విద్యార్థులకు అందజేశారు. ఎంఈవో మురళీనాయక్, ప్రిన్సిపాల్ శివకుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోయినపల్లి: విలాసాగర్ హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు బొల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

సంఘాలకు 'సహకారం' అందించాలి


మాట్లాడుతున్న బండి దేవదాస్

సిరిసిల్ల: రైతుల సంక్షేమం కోసం నెలకొల్పిన సహకార సంఘాలకు ప్రభుత్వ అధికారులు సహకారం అందించాలని సిరిసిల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం(పీఏసీఎస్) సభ్యులు కోరారు. సిరిసిల్ల సింగిల్‌విండో మహాజన సభ చైర్మన్ బండి దేవదాస్ అధ్యక్షతన శనివారం స్థానిక పద్మనాయక ఏసీ ఫంక్షన్ హాల్‌లో జరిగింది. రైతులు మాట్లాడుతూ దశాబ్ద కాలంలో సింగిల్‌విండోల ఆధ్వర్యంలోనే ధాన్యం కొనుగోళ్లు జరిగాయని, ఈ ఏడాది మహిళా సంఘాల ద్వారా చేపట్టడం సరికాదన్నారు. గతంలో మహిళా సంఘాల సభ్యులు తమతో ధాన్యం కొనుగోళ్లు సాధ్యం కాదంటేనే సహకారం సంఘాలకు అందించారని గుర్తు చేశారు. పీఏసీఎస్‌ల ద్వారా రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేయడంతో సంఘాలకు ఆర్థికంగా కలిసి వస్తోందన్నారు. వేములవాడ ప్రాంతాల్లో పీఏసీఎస్‌లకు ఇస్తూ.. సిరిసిల్ల ప్రాంతంలో మహిళా సంఘాలకు అప్పజెప్పడంపై రైతులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సగం కొనుగోలు కేంద్రాలకు సహకార సంఘాలకు, మరో సగం కేంద్రాలు ఐకేపీలకు అప్పగించాలని సభ్యులు కోరారు. సింగిల్‌విండో కార్యదర్శి బి.నరేశ్‌కుమార్ మాట్లాడుతూ రూ.24.27కోట్లతో లావాదేవీలు సాగిస్తోందని తెలిపారు. సిరిసిల్ల ఏఎంసీ చైర్మన్ వెల్ముల స్వరూపారెడ్డి, సంఘం పీఏసీ డైరెక్టర్లు ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఖైరి ప్రభాకర్, గడీల సురేశ్‌కుమార్, పన్యాల ప్రమీల, సత్తు వెంకట్‌రెడ్డి, వెన్నమనేని శ్రీధర్‌రావు, కొమ్మెట పర్శయ్య, బండి దేవేందర్ యాదవ్, శనిగరపు లక్ష్మి, బనావత్ గన్యానాయక్ పాల్గొన్నారు. ఆరుగురు రైతులకు గొర్రెల కొనుగోలుకు రూ.32 లక్షల దీర్ఘకాలిక రుణాల చెక్కులు పంపిణీ చేశారు.

రైతు సంక్షేమం, అభివృద్ధి లక్ష్యం

ముస్తాబాద్: రైతుల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పోతుగల్ సహకార సంఘం పని చేస్తోందని చైర్మన్ తన్నీరు బాపురావు పేర్కొన్నారు. పోతుగల్ సింగిల్‌విండో సర్వసభ్య సమావేశం చైర్మన్ అధ్యక్షతన శనివారం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ.. నష్టాల బాటలో ఉన్న సంఘాన్ని లాభాల బాటలోకి తీసుకొచ్చామన్నారు. ఆరు నెలల్లో రైతులకు రూ.13.24కోట్ల పంట రుణాలు అందించినట్లు తెలిపారు. రూ.1.66 కోట్ల దీర్ఘకాలిక రుణాలు ఇచ్చామన్నారు. రూ.1.05 కోట్ల ఎరువులను రైతులకు అందించినట్లు పేర్కొన్నారు. రెండు బంకుల ద్వారా రూ.6కోట్ల విలువైన పెట్రో ఉత్పత్తులను విక్రయించినట్లు వివరించారు. రూ.30కోట్ల లావాదేవీలతో సంఘం ప్రగతిపథంలో ఉందన్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మహిళలకు అందించడం అభినందనీయమని, సంఘాలకు కూడా ఆ బాధ్యతలు అప్పగించాలని కోరారు. వైస్ చైర్మన్ రాజేశంగౌడ్, డైరెక్టర్లు సతీశ్‌చందర్, కట్ట బాపురావు, లక్ష్మణ్‌రావు, వెంకట్‌రెడ్డి, నర్సింలు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

కోనరావుపేట: సింగిల్‌విండో పరిధిలోని రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని సింగిల్‌విండో చైర్మన్ బండ నర్సయ్య అన్నారు. కోనరావుపేట సింగిల్‌విండో సర్వసభ్య సమావేశాన్ని శనివారం నిర్వహించారు. వానాకాలం సీజన్‌లో విండో పరిధిలో ఏర్పాటు చేసిన 12 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 1.27లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.29.55లక్షలను రైతుల ఖాతాల్లో వేశామన్నారు. వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి, డైరెక్టర్లు కొరెడ్ల రమేశ్‌రెడ్డి, గొట్టె మహేశ్వరి, మామిడి రమ, ముత్యాల కిషన్‌రెడ్డి, బాణాపురం రంగారెడ్డి, భూపతిరెడ్డి, అనిల్‌కుమార్, ఆనందం పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

ఉగాది పురస్కారం అందజేత



కోనరావుపేట: ధర్మారం గ్రామానికి చెందిన మండల చిరంజీవికి ఉగాది–2025 పురస్కారం అందజేశారు. కరీంనగర్‌లోని కళాభారతిలో శనివారం కల్లి నర్సయ్య దొర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండల చిరంజీవి, పూర్ణిమకు పురస్కారాన్ని అందజేశారు. విద్యారంగంలో విశిష్ట సేవలందిస్తూ ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తున్న ఆయన సేవలను గుర్తించి ఈ అవార్డును అందించామని నిర్వాహకులు పేర్కొన్నారు.

పండుగ రోజుల్లో ఆస్తి పన్ను చెల్లించొచ్చు

సిరిసిల్లటౌన్: మున్సిపల్ ఆస్తి పన్ను గడువు ఈనెలాఖరుతో ముగియనున్న నేపథ్యంలో ఆది, సోమవారాలు కార్యాలయంలో చెల్లించొచ్చని కమిషనర్ ఎస్.సమ్మయ్య సూచించారు. శనివారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ సందర్భంగా కూడా బిల్లులు యథావిధిగా సిబ్బంది తీసుకుంటారని, ప్రజలు గమనించాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు మినరల్ వాటర్ ప్లాంట్

వేములవాడఅర్బన్: వేములవాడ మున్సిపల్ పరిధి నాంపల్లి ప్రభుత్వ పాఠశాలకు యూనిమోని ఫైనాన్స్ సర్వీసెస్ లిమిటెడ్ వేములవాడ బ్రాంచ్ మేనేజర్ బొల్లం నాగరాజు ఆధ్వర్యంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను శనివారం అందజేశారు. మండల విద్యాధికారి బన్నాజీ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులున్నారు.

సిరిసిల్ల ఎడ్యుకేషన్: నెహ్రూనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు వాటర్ ఫిల్టర్‌ను యునిమోని సీఈవో కృష్ణన్, జోనల్ మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా అందించారు.

25 శాతం ఎల్ఆర్ఎస్ పూర్తి

ఇల్లంతకుంట: మండలంలో వివిధ గ్రామ పంచాయతీల్లో శనివారం నాటికి ఎల్ఆర్ఎస్ రుసుము 25 శాతం వరకు చెల్లించారని కార్యదర్శులు తెలిపారు. 1,048 మంది ఎల్ఆర్ఎస్ కోసం 2020లో దరఖాస్తు చేసుకోగా.. అందులో ఇల్లంతకుంట గ్రామ పంచాయతీకి చెందినవారే 743 మంది ఉన్నారు. ఇల్లంతకుంట గ్రామ పంచాయతీలో ఎల్ఆర్ఎస్ రుసుము స్వీకరిస్తున్న కార్యదర్శి మధు మాట్లాడుతూ.. ఈనెల 30, 31ల్లో ఆన్‌లైన్లో చెల్లించడానికి అవకాశముందన్నారు.

ఆరోపణలు చేస్తే సహించేది లేదు

తంగళ్లపల్లి: తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోనని చిన్నలింగాపూర్ మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ నాయకుడు బైరినేని రాము అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మునిగెల రాజు, మల్లేశ్‌యాదవ్, భరత్‌గౌడ్, జలంధర్‌రెడ్డి, చరణ్‌యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


అసత్య ప్రచారం చేయొద్దు

వీర్నపల్లి: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిపై మాట్లాడుతున్న సందర్భంలో అనుకోకుండా సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి కాలు తనకు తగిలిందని, ఆ వీడియో ప్రతిపక్షాలు వివిధ గ్రూపుల్లో ప్రచారం చేస్తూ ట్రోల్ చేయటం సరికాదని మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ శనివారం అన్నారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ

ఇల్లంతకుంట: జిల్లాపరిషత్ హైస్కూల్, కేరళ మోడల్ స్కూల్ 10వతరగతి పరీక్షా కేంద్రాలను శనివారం ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీ చేసింది. ఇల్లంతకుంట హైస్కూల్లో 124 మంది, కేరళ మోడల్ స్కూల్లో 200 మంది పరీక్షలు రాశారు.

బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి



సిరిసిల్లటౌన్: తెలంగాణ రాష్ట్రం ఆమోదించిన బీసీ బిల్లును చట్టబద్ధత చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఢిల్లీలో బీసీల పోరు గర్జన కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు వీరవేని మల్లేశం, కమలాకర్, రాములు, తిరుపతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విద్యానగర్‌లో 'మీకోసం'


మాట్లాడుతున్న సీఐ కృష్ణ

సిరిసిల్లక్రైం: సామాజిక అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పోలీసులు నిర్వహించే మీకోసం కార్యక్రమాన్ని విద్యానగర్‌లో శనివారం సీఐ కృష్ణ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ల మోసాలు, సైబర్ మోసాలు, మహిళా చట్టాలు, షీటీం, నూతన చట్టాలు, సీసీ కెమెరాల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు.

సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత

ఎల్లారెడ్డిపేట: రాచర్లబొప్పాపూర్‌లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం లబ్ధిదారులకు బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. కృష్ణహరి, ఇల్లందుల శ్రీనివాస్‌రెడ్డి, శివరాంరెడ్డి, దేవారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లబ్ 2

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

ఎల్లారెడ్డిపేట: కోర్ బోలీ లంబాడీ భాష శాసనసభలో ప్రభుత్వ ఆమోదం పొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని పాత బస్టాండ్‌లో ముఖ్యమంత్రి చిత్రపటానికి నాయకులు క్షీరాభిషేకం చేశారు. దొమ్మాటి నర్సయ్య, సద్ది లక్ష్మారెడ్డి, నంది కిషన్, బండారి బాల్‌రెడ్డి, పందిర్ల శ్రీనివాస్, గణపతి, అనిల్‌నాయక్, నవీన్‌నాయక్, శ్రీనునాయక్ తదితరులున్నారు.

వీర్నపల్లి: బాబాయిచెరువుతండా గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు సంతోష్‌నాయక్ ఆధ్వర్యంలో శనివారం సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. భూక్యా మదన్‌లాల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఆలస్యమైనా.. అదే బుకాయింపు



సిరిసిల్ల పాత బస్టాండులో శుక్రవారం ఉదయం 7.36 గంటలకు నిరీక్షిస్తున్న విద్యార్థులు (గూగుల్ మ్యాప్)

సిరిసిల్ల: జిల్లా కేంద్రంలోని పాతబస్టాండులో శుక్రవారం ఉదయం 7.45 గంటల వరకు మండెపల్లి మోడల్ స్కూల్‌కు వెళ్లే ఆర్టీసీ బస్సు రాలేదు. ఒంటిపూట బడి కావడంతో ప్రార్థన సమయం ఇక్కడే గడిచిపోయింది. ఇదే విషయాన్ని 'సాక్షి'లో 'టైంకు రాని బస్సు.. బడిలో ప్రార్థన మిస్సు' అనే శీర్షికతో ఫొటో ఐటమ్‌ను ప్రచురించింది. దీనిపై స్పందించిన సిరిసిల్ల ఆర్టీసీ డిపో అధికారులు అది తప్పుడు వార్త అని, వేళకు బస్సులు నడుపుతున్నామని బుకాయిస్తూ.. జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝాకు నివేదిక ఇచ్చారు. ఇలాంటి ఖండనలు ఉంటాయని ముందే ఊహించిన 'సాక్షి' జీపీఎస్ సాయంతో శుక్రవారం ఉదయం 7.36 గంటలకు బస్సు కోసం నిరీక్షిస్తున్న విద్యార్థుల ఫొటోను తీసింది. ఈ ఫొటో తీసిన పది నిమిషాల వరకు బస్సు రాలేదు. బస్సు ఆలస్యం కావడం సామాన్యమైన విషయమే. కానీ దాన్ని అంగీకరించకుండా 'సాక్షి'లో వచ్చిన కథనమే తప్పు అని ఖండిస్తూ కలెక్టర్‌కు నివేదిక ఇవ్వడం మరీ దారుణం. ఈ ఫొటోకు సిరిసిల్ల ఆర్టీసీ అధికారులు ఏం సమాధానం చెబుతారో ఆలోచించుకోవాలి.

కర్బూజపై రంజాన్ చిత్రం



వేములవాడఅర్బన్: వేములవాడ మైనార్టీ గురుకుల పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థులు ఎలగందుల రాజు, దీక్షిత్ రంజాన్ మాసం సందర్భంగా కర్బూజ మీద మక్కా, ఖాజా, మీనర్ చంద్, నమాజ్ చేస్తున్న ముస్లిం చిత్రం వేశారు. పాఠశాలలోని ఆర్ట్ టీచర్, ప్రముఖ సూక్ష్మ కళాకారుడు గాలిపెల్లి చోళేశ్వర్‌చారి ఆధ్వర్యంలో ఈ చిత్రాన్ని చేసినట్లు తెలిపారు.

వానర ప్రేమికుడు



గంభీరావుపేట: గోరింటాల గ్రామానికి చెందిన వన సంరక్షణ సమితి మాజీ అధ్యక్షుడు కొలుముల బాల్‌రెడ్డి వానరాల కోసం ఏర్పాటు చేసిన తొట్టిల్లో స్వచ్ఛందంగా నీళ్లు తెచ్చి పోస్తున్నాడు. వేసవిలో కోతులు దాహంతో అలమటించడం చూడలేక పెద్దమ్మ అటవీ ప్రాంతంలోని తొట్టిల్లో ట్రాక్టర్‌పై నీళ్లు తెచ్చి పోస్తున్నాడు.

ఆరు దశాబ్దాల అనుభవానికి అరుదైన సత్కారం


ఉమాశంకర్‌ను సత్కరిస్తున్న న్యాయవాదులు

సిరిసిల్లకల్చరల్: షష్టి పూర్తి చేసుకునే వాళ్లను చాలా మంది చూసి ఉంటారు. నిర్దిష్టమైన వృత్తిని ఎంచుకొని అందులో దీర్ఘకాలంపాటు రాణించేవాళ్లు అరుదుగా ఉంటారు. క్లిష్టమైన కేసుల లోతుపాతులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి మరీ సాగించే న్యాయవాద వృత్తిలో ఏకంగా ఆరు దశాబ్దాలపాటు కొనసాగడం జిల్లాలో అరుదైన విషయంగా నిలిచింది. ఈ అరుదైన అనుభవాన్ని అందమైన జ్ఞాపకంగా మలచాలని భావించిన ఆయన శిష్యగణం శనివారం ఘన సత్కారానికి శ్రీకారం చుట్టింది. పట్టణంలోని లహరి మినీ ఫంక్షన్ హాల్ ఇందుకు వేదికైంది. ముఖ్యంగా భిన్నమైన మలుపులతో కూడి ఉండే సివిల్ వివాదాలను సమర్థంగా వాదిస్తాడనే ఖ్యాతి దక్కించుకున్న తొలి తరం న్యాయవాది ఉమాశంకర్‌ను అతని శిష్యగణం అపూర్వంగా సత్కరించింది. న్యాయవాది బొంపెల్లి రవీందర్‌రావు బృందం ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గజమాలతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక ప్రదానం చేశారు. అయిలి నాగరాజు, ఇ.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి


దేవునిగుట్టతండాలో మాట్లాడుతున్న తిరుపతి

ఎల్లారెడ్డిపేట: గ్రామాల్లో ఎలాంటి కుల వివక్ష లేకుండా మానవ హక్కుల పరిరక్షణకు అందరూ కృషి చేయాలని జిల్లా విజిలెన్స్ ఎస్సీ, ఎస్టీ కమిటీ సభ్యుడు ఆజ్మీరా తిరుపతినాయక్, తహసీల్దార్ సుజాత అన్నారు. దేవునిగుట్టతండాలో శనివారం అధికారులు, నాయకులు సివిల్ రైట్స్ డే నిర్వహించారు. ప్రతిజ్ఞ చేశారు. ఆర్ఐ సంతోష్, పోలీస్ కానిస్టేబుల్ ప్రసాద్, ప్రత్యేకాధికారి భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి దేవేంద్ర, అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఇల్లంతకుంట: రేపాక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి సరస్వతి ప్రతిజ్ఞ చేయించారు. రెవెన్యూ శాఖ అధికారి రమేశ్, బుట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడరూరల్: గ్రామాల్లో కులమతాలకతీతంగా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని ఎస్ఐ మారుతి అన్నారు. జయవరం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఎంపీవో రమేశ్, మండల గిర్దవర్ బి.బాలు, గ్రామస్తులు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కోనరావుపేట: వెంకట్రావుపేటలో పౌర హక్కుల దినం నిర్వహించారు. ప్రతిజ్ఞ చేశారు. నాయబ్ తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీవో అరిఫ్‌పాషా, ఆర్ఐ రాజశేఖర్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వీర్నపల్లి: భూక్యాతండా గ్రామంలో పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఇన్‌చార్జి తహసీల్దార్ ముక్తార్ పాషా మాట్లాడారు. ఇన్‌చార్జి ఎంపీడీవో వాజిద్, ఆర్ఐ శివకుమార్ తదితరులున్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

ఇల్లంతకుంట: నర్సక్కపేట గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద చేపట్టిన సీసీ రోడ్డు పనులు శనివారం గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. సీనియర్ నాయకుడు ఎలేటి మాధవరెడ్డి మాట్లాడారు. గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్ట నరసింహారెడ్డి, ఉపాధ్యక్షుడు ముత్యం తిరుపతి, కార్యదర్శి మైపాల్‌రెడ్డి, గొర్రె మహేశ్, నరసయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవాలయం వద్ద.. దాచారం గ్రామంలోని వరదరాజస్వామి దేవాలయం వద్ద సీసీ రోడ్డు పనులను శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు భూమల్ల అనిల్‌కుమార్ ప్రారంభించారు. మారవేని రాజు, శ్రీశైలం, శ్రీహరి, పొన్నం కష్ణ, కోల సంతోష్, యాదగిరి, జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: మల్కాపూర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ సహకారంతో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షల అంచనాలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు.

ఇఫ్తార్ విందు

కోనరావుపేట: మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇఫ్తార్ విందు నిర్వహించారు.

బోయినపల్లి: తడగొండ గ్రామ మదీన మసీద్ కమిటీ ముస్లింలకు జోగినిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.

వేములవాడ: స్థానిక ముస్లింలు ఇఫ్తార్ విందు జరుపుకున్నారు.